**40 ఏళ్లు దాటితే సాధారణ వైద్యపరీక్షలు తప్పనిసరి**



ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం। 2। జూలై। 2025 పేజీలు 6

# ఐదు పోలీస్ స్టేషన్‌లలో మహిళా బ్లూకోల్ట్

- 1.కామారెడ్డి,
- 2.దేవునిపల్లి,
- 3.బిక్కనూర్
- 4. బాన్సువాడ
- 5.ఎల్లారెడ్డి



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 01, (ప్రజాజ్యోతి) మహిళా పోలీసులతో కూడిన బ్లూకోల్ట్ విధులను కామారెడ్డి, దేవునిపల్లి,బిక్కనూర్, బాన్సువాడ మరియు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లలో అమలు చేయాలని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాజేష్ చంద్ర జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న నేటి తరుణంలో, ఈ శక్తి వనరులను పరిపూర్ణంగా వినియోగించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని మొదటిగా మన కామారెడ్డి జిల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్లలో అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



## మండల సమైక్య ఏపీఎంగా సాయిలు



భిక్కనూరు ఆగస్టు 1 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల సమైక్య ఏపీఎంగా సాయిలు బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీనివాసులను దోమకొండ మండలానికి బదిలీ చేశారు.ఆయన స్థానంలో రాజంపేట మండలంలో పనిచేస్తున్న సా యిలు ను నియమించారు.ఈ మేరకు కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు.అనంతరం మహిళా సమైక్య ప్రతినిధులు ఆయనను అభినందించారు.మహిళా సమైక్య అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు

## భిక్కనూరు హైవేపై రోడ్డు ప్రమాదం



బిక్కనూరు ఆగస్టు 1 (ప్రజా జ్యోతి) భిక్కనూరు రాజీవ్ రహదారి 44 భిక్కనూరు ఎడ్ల కట్ట వాగు వద్ద తిప్పాపూర్ గ్రామానికి చెందిన భూంపల్లి భీమయ్య కామారెడ్డి నుండి తిరుగు ప్రయాణంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర రక్తస్రావం కావడంతో అటుగా వెళుతున్న రామేశ్వరపల్లి కి చెందిన కుడికియాల ఏకనాథ్ గమనించి బిక్కనూర్ పోలీస్ స్టేషన్ కి తెలియజేయడం జరిగింది సంఘటన స్థలాన్ని ఎస్సై ఆంజనేయులు పరిశీలించి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది అతడి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు తెలిపారు.



## పింఛన్ల పంపిణీ

ప్రజా జ్యోతి జుక్కల్ ఆగస్టు,1 జుక్కల్ మండలంలోని లాడేగవ్ గ్రామంలో తపాలా శాఖ అధికారి బి పి ఎం సచిన్ ముఖ గుర్తింపు ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి కే సంతోష్ గ్రామ సిబ్బంది విట్టల్ గౌడ్ పరిశీలించారు, వేలిముద్రకు బదులుగా ముఖ గుర్తింపు విధానాన్ని వినియోగించి చేయూత పింఛన్లు పంపిణీ చేపట్టారు లబ్ధిదారులకు ఆధునిక సాంకేతికత సేవలను అందించేందుకు ఈ విధానాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఇది సులభతర సేవలు వైపుగా ఒక్క ముందడుగని పేర్కొన్నారు పింఛన్ పొందిన లబ్ధిదారులు ఈ కొత్త విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు

## గ్రామస్థులపై అవగాహన కల్పించిన అధికార బృందం

రాజంపేట ఆగస్టు 1 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలం కొండాపూర్ క్లస్టర్‌లోని కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం ఎంపీడీవో బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మద్యం మానసిక, శారీరక, ఆర్థిక నష్టాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీజ, సీసీ భాగయ్య, పీహెచ్సీ సెంటర్ ఏఎన్ఎం అలేఖ్య, గ్రామ సంఘం ఓబీలు, ఆశా వర్కర్‌లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. వారు గ్రామస్తులతో సమావేశమై మద్యం వినియోగం నివారణపై పలు విషయాలను వివరించారు. "ఆరోగ్యకరమైన గ్రామ సమాజం కోసం మద్యాన్ని దూరం పెట్టాలి" అనే నినాదంతో కార్యక్రమాన్ని ముగించారు.





## గాంధారి మండలంలో ఆర్డీఓ పర్యటన

గాంధారి ఆగష్టు1(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలో పలు గ్రామాలలో శుక్రవారం రోజు ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థ సింహారెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు.గండివెట్ తండా, హేమ్లా నాయక్ తండా, మరియు మడుగు తండా గ్రామాలలో ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పథకం కింద నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.గండివెట్ తండాలో జరిగిన 'డ్రై డే, ఫ్రై డే' కార్యక్రమంలో పాల్గొన్నారు.మడుగు తండాలోని ప్రాథమిక పాఠశాలలో అటవీ శాఖ నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రాజేశ్వర్, ఎఫ్ఆర్ఓ హేమ చందన, పంచాయితీ కార్యదర్శులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఘనంగా వన మహోత్సవం'



గాంధారి మండలంలోని మడుగు తాండాలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థ సింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ హేమచందన పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ఎంత అవసరమో వివరించారు. ఆర్డీఓ పార్థ సింహా రెడ్డి పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మొక్కలు నాటిన అధికారులు

ఆర్డీఓ పార్థ సింహా రెడ్డి, ఇతర అధికారులు మరియు పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అరుణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సునీత, అటవీ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 'ఇందిరమ్మ ఇళ్ల' నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీవో



రాజంపేట, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి) కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మండల ఎంపీడీవో బాలకృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీజ, సీసీ బాగయ్య, హౌసింగ్ ఏఈ రాము పాల్గొన్నారు. ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేసిన ఎంపీడీవో, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం పోస్టాఫీస్ వద్ద పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులతో భేటీ అయ్యారు. నిధుల కొరతతో ఇళ్ల నిర్మాణం నిలిచిపోవడాన్ని గమనించిన ఆయన, గ్రామ సంఘాల ద్వారా బ్యాంకు శ్రీనిధి లోన్లు పొంది ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.



## శిథిల దేవాలయాల పునర్నిర్మాణానికి ఎమ్మెల్యేకు వినతిపత్రం

రాజంపేట ఆగస్టు 1 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలోని ప్రముఖ దేవాలయాలు వెంకటేశ్వర స్వామి, రాజరాజేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి ఆలయాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయని, వీటి పునర్నిర్మాణం అత్యవసరమని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు కలిసి శుక్రవారం భారతీయ జనతా పార్టీకి చెందిన కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిగి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "ప్రజల ఆస్తిక భక్తిని ప్రతిబింబించే ఈ ఆలయాల పునరుద్ధరణకు నేను సొంత నిధులతో సహాయం చేస్తాను. దేవాలయాల పునర్నిర్మాణం ద్వారా గ్రామీయుల ఆధ్యాత్మిక భావాలను ప్రోత్సహించాలన్నదే నా లక్ష్యం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ వయస్సుల యువకులు, మహిళలు పాల్గొన్నారు. గ్రామస్థుల అభ్యర్థనపై స్పందించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి హామీ ఇవ్వడం గ్రామ ప్రజల్లో ఉత్సాహం నింపింది.

## ఘనంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జన్మదిన వేడుకలు



గాంధారి ఆగష్టు 1(ప్రజాజ్యోతి ) ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూర్పు రాజుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు బహుకరించడంతో పాటు మొక్కలు నాటారు.ఈ వేడుకల్లో తూర్పు రాజులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ మరియు ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని మనసారా కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వాలీబాల్ పోటీలను విజయవంతం చేయండి

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 1 బీబీపేట మండలంలో మండల స్థాయిలో క్రీడా భారతి ఆధ్వర్యంలో బీబీపేట పట్టణంలో అండర్ 19 వాలి బాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని క్రీడభారతి మండల కన్వీనర్ బాలకృష్ణ ప్రకటనలో తెలిపారు ఇందులో భాగంగా రేపటి సాయంత్రం లోపు ప్రతి గ్రామం నుండి ఒక జట్టు చొప్పున పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు శనివారం సాయంత్రం లోపు జట్లను నమోదు చేసుకోవాలి ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుంది సాయంత్రం అందుకునే బహుమతుల ప్రదానోత్సవం ప్రముఖుల చేతుల మీదుగా ఉంటుదని మండలం ప్రథమ, ధ్వితీయ. %ఽ% తృతీయ బహుమతులు అందచేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నవీన్, హరీష్, ప్రభాస్ ఇంకా తదితరులు తెలిపారు.



## 77 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు



**- రక్తదానం చేసే వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ.**

కామారెడ్డి టౌన్ ఆగస్టు 01, (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు శుక్రవారం 77 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా రక్తదానం చేసిన వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గుండె సంబంధిత,కొలెస్ట్రాల్,క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని రక్తదానం చేయడానికి ఇప్పటికీ సమాజంలో కొంతమంది వెనకడుగు వేస్తున్నారని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,టెక్నీషియన్ ప్రమోద్ లు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఎల్లారెడ్డి ఆగస్టు -1 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ తండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు నేనావత్ రవి కుమార్ ఇటీవలే ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై చనిపోవడంతో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబానికి శుక్రవారం ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుల ఆధ్వర్యంలో రూ.10 వేలు రవికుమార్ కుటుంబానికి అందజేశారు. రవికుమార్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భార్య, పిల్లలకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తమ వంతు సహాయంగా ఒక పదివేల రూపాయలను ఆర్థిక అందజేశామన్నారు. ఆర్థిక సహాయానికి ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్, ఉపాధ్యక్షులు కిరణ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచం సిద్దు, మరియు ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్ , గ్రామ అధ్యక్షులు ప్రకాష్,ఎంవైఎఫ్ అధ్యక్షులు భాగేష్, హైమద్, మహిపాల్, కైలాష్ , రాజేందర్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

ఎల్లారెడ్డి ఆగస్టు -1 (ప్రజా జ్యోతి ) ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మదినాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాసనసభ్యులు మదన్మోహన్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతున్నీ ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధమైందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్, ఉపాధ్యక్షులు కిరణ్, పట్టణ అధ్యక్షులు కంచం సిద్దు, మరియు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా ఆశ మొల్ల ,మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్, బాగేష్, మైపాల్, ఉండపల్లి రవి, కైలాష్ రాజేందర్ ,అనిల్, సల్మాన్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గాంధారి ఆగష్టు 1(ప్రజాజ్యోతి) గాంధారి మండలం లోని గుర్జల్ గ్రామంలో శుక్రవారం రోజు స్థానిక ఎమ్మెల్యే మదన్ మొహన్ ఆదేశాల మేరకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణి చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి డైరెక్టర్ భాస్కర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఇందిరమ్మ సభ్యులు శ్యామ్ శ్రీనివాస్,గంగారాం రాజు, చందర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



ఎల్లారెడ్డి ఆగస్టు -1 ( ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మదిన సందర్భంగా పట్టణంలోని నీలకంఠేశ్వరాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేసి, అన్న శాంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి అభివృద్ధిలో ఎనలేని కృషి చేస్తున్నారని, భవిష్యత్‌లో ఆయనకు మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వెలుగొందాలని కోరుతూ, జిల్లా కేంద్రంతో పోటీ పడేలా ఎల్లారెడ్డిని అభివృద్ధి ప్రదాతగా తీర్చిదిద్దాలని నాయకులు అభిలషించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మాజీ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ సీనియర్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, మాజీ కౌన్సిలర్ నీలకంఠం, అల్లం శ్రీనివాస్, సాయిబాబా, నాగం గోపీకృష్ణ, అశోక్ అప్ప, శుభాషప్ప, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బృందం పర్యటన



జుక్కల్ ఆగస్టు 1 ప్రజా జ్యోతి కేంద్ర ప్రభుత్వం పథకాల అమలు పరిశీలించేందుకు జాతీయస్థాయి పర్యవేక్షణ అధికారి. సుధాకర్ రెడ్డి. సెంట్రల్ మానిటరింగ్ ఆఫీసర్. లోహిత్ రెడ్డి సెంట్రల్ అసిస్టెంట్ ఆఫీసర్ కామారెడ్డి ఏపిడి. వామన్ రావు. ఎంపీడీవో బి. శ్రీనివాస్. ఏపీఓ. తులసిరామ్. .బృందం శుక్రవారం మండలంలోని లాడేగావ్ గ్రామపంచాయతీలో పర్యటించింది కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జాతీయస్థాయి పరీక్షల బృందం ఉపాధి హామీ కూలీలు గ్రామ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు ఉపాధి హామీ పథకాలలో భాగంగా గ్రామాలలో క్షేత్రస్థాయిలో అమలైన పనులను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారుచేసి నిధులు కేటాయించి పనులు చేపడుతామని చెప్పారు, మహిళా సంఘాల సభ్యులకు ఇప్పటివరకు కోటి ముప్పై లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. అని చెప్పారు. కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ సతీష్ పటేల్. మాజీ సర్పంచ్ అశ్విని రాజశేఖర్ పటేల్. గ్రామ కార్యదర్శి. సంతోష్.ఈసీ. స్వామి దాస్. టెక్నికల్ అసిస్టెంట్.అశోక్ గౌడ్. ఫీల్డ్ అసిస్టెంట్. బి. కొండయ్య కరోబార్. విట్టల్ గౌడ్.మహిళ అధ్యక్షురాలు. పి. లక్ష్మి. ఏపీఎం సత్యనారాయణ. సీసీ సాయిలు. తదితరులు పాల్గొన్నారు




## బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారు

మాచారెడ్డి ఆగస్టు 01, (ప్రజాజ్యోతి) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వము 12 సంవత్సరాలుగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దగ్గరవుతున్న ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందారని అన్నారు. కేంద్ర ప్రభుత్వము నల్ల చట్టాలతో స్వామినాథ కమిటీని కూడా సిఫార్సును అమలు చేయకుండా 44 చట్టాలను నాలుగు చట్టాలు కుదింపజేయడం దాంట్లో వ్యవసారంగాన్ని చేర్చడం కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయంగాను అప్పజెప్పడానికి ముందడుగు వేస్తుందని వారన్నారు. ఇప్పటికైనా మాచారెడ్డి మండలం కేంద్రంలో రైతులు కార్మికులు నిరుపేదలు ఉన్నటువంటి మండలాన్ని రైతులు సాగు చేసుకుంటున్నా అడవు భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని తప్పుడు పడ్డదాని సరి చేసి ఇవ్వాలని అన్నారు. నిరుపేదలకు భూమి ఇందిరమ్మ ఇండ్లు భూమి కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను గత పది సంవత్సరాలుగా నిరుపేదలకు ఎలాంటి పథకాలు ఇవ్వకుండా గత ప్రభుత్వము కేవలం వారి కార్యకర్తలకే ఇవ్వడం జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము ప్రజల సంక్షేమ ధ్యేయంగా అందరికీ అందేలాగా చూడాలని వారన్నారు. అదేవిధంగా ఈనెల 6 తేదీ కామారెడ్డి మున్నూరు కాపు సంఘం లో సిపిఐ జిల్లా 3 వ. జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నందున ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నంనేని సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కామారెడ్డి జిల్లా ఇన్చార్జి పశ్య పద్మ , సిపిఐ కామారెడ్డి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది. వి ఎల్ నరసింహారెడ్డి హాజరవుతారు అన్నారు. మండల సంబంధించిన సిపిఐ ప్రజా సంఘాల కార్మిక సంఘాల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్.దశరథ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. బాలరాజ్, సిపిఐ మండల కార్యదర్శి ఎం దేవయ్య, బి గంగాధర్, ఏ. భూమయ్య, దేవరాజు ,ఎం రమేష్, అహ్మద్ ఖాన్ ,ఎల్లయ్య, జి కృష్ణ, కే మల్లేష్. సిపిఐ మార్చి రెడ్డి, మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

## మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమల్ రెడ్డిని పరామర్శించిన బీసీ నాయకులు

సదాశివనగర్ ఆగస్టు1 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన మలి విడత ఉద్యమకారుడు మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమలరెడ్డిని శుక్రవారం బిసి నాయకులు పరామర్శించారు. ఇటీవల తిరుమలరెడ్డి మాతృమూర్తి మృతి చెందడంతో విషయం తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆరె క్షత్రియ రాష్ట్ర నాయకులు తానాజీ రావు, సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, జిల్లా ఆర్య క్షత్రియ కార్యదర్శి శివాజీ రావు, అంతంపల్లి సింగిల్ విండో ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు



# 40 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి

**- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 01, (ప్రజాజ్యోతి) శుక్రవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించారు. ముందుగా సదరం బిల్డింగ్ ను సందర్శించి ఈ బిల్డింగ్ రిపేరింగ్ పనులు పరిశీలించి సౌకర్యవంతంగా ఉండేలా మరియు సుందరంగా కనబడేలా మరమ్మతులు చేయించాలని, అదేవిధంగా సదరం వైద్య పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ తదితర అన్ని సమకూర్చుకోవాలని ఆస్పత్రి సూపరింటిండెంట్ సూచించారు.మున్సిపల్ కమిషనర్ మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు వైద్య పరీక్షల నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంను సందర్శించి శిబిరంలో మహిళకు అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి అందరూ కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని చూచించారు. ఇట్టి ఆరోగ్య శిబిరంలో 86 మంది మహిళలకు వైద్య మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధ్య వయసులో అనేక కారణాల వలన మనుషులకు కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంటదని అలాంటి వ్యాధులను ముందే గుర్తించి చికిత్స చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు కాబట్టి 40 సంవత్సరాలు పైబడిన వారు అందరూ తప్పనిసరిగా సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ , జనరల్ సర్జన్( శస్త్ర చికిత్సా నిపుణులు), ఆర్థోపెడిక్ ( ఎముకల వైద్య నిపుణులు ), ఆప్తాల్మిక్ ( కంటి వైద్య నిపుణులు),ఈ.ఎన్. టి.(చెవి,ముక్కు గొంతు వైద్య నిపుణులు) గైనిక్ విభాగము ( స్త్రీ వైద్య నిపుణులు ) తదితర విభాగాల వైద్య నిపుణులు ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. మరియు చికిత్సలు అందించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్,అడిషనల్ డి.ఎం.ఈ. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మరియు ఆర్.ఎం.ఓ.లు, వైద్యులు , నర్సింగ్ సూపరింటెండెంట్ , నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

# మహిళా బ్లూకోల్ట్ విధులు ప్రారంభం

**జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 01, (ప్రజాజ్యోతి) మహిళా పోలీసులతో కూడిన బ్లూకోల్ట్ విధులను కామారెడ్డి, దేవునిపల్లి,బిక్కనూర్, బాన్సువాడ మరియు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లలో అమలు చేయాలని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాజేష్ చంద్ర జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న నేటి తరుణంలో, ఈ శక్తి వనరులను పరిపూర్ణంగా వినియోగించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని మొదటిగా మన కామారెడ్డి జిల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్లలో అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం బ్లూకోల్ట్ విధులు నిర్వహించే మహిళా పోలీసులతో స్వయంగా ఎస్పీ మాట్లాడి ముందస్తుగా స్వీయ రక్షణ పాటిస్తూ అనగా హెల్మెట్ ధరించి వాహనం జాగ్రత్తగా నడుపుతూ నేర నియంత్రణకు, డయల్ 100 కాల్‌కు తక్షణ స్పందించవలసి ఉంటుందని ధైర్యంగా ఈ విధులను నిర్వహించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, ఏఎస్పీ చైతన్య రెడ్డి (కామారెడ్డి), కామారెడ్డి, సదాశివనగర్ ఇన్‌స్పెక్టర్‌లు నవీన్, కృష్ణ, సంతోష్ కుమార్ (రిజర్వ్ ఇన్‌స్పెక్టర్) మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

**- జిల్లాలో 68 మంది బాలబాలికల సంరక్షణ - 8 కేసులు నమోదు**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం ఈసంవత్సరం జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,రెవెన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్ ,వివిధ శాఖల అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 68 మంది బాలబాలికలను గుర్తించి సి డబ్ల్యూ సి ముందు హాజరుపర్చగా వారి యొక్క తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి వారికి అప్పగించడం జరిగిందని, వీరిలో బాల కార్మికులు %-% 30, బడికి వెళ్లని పిల్లలు %-% 38, మంది ఉన్నారు.18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 08 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.తరుచు బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.వీధి బాలలను చూసినప్పుడు స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.





# ఎక్స్ప్రెస్ రైలు ఆగేలా కృషి : బండి సంజయ్

బిక్కునూరు ఆగస్ట్ 1( ప్రజా జ్యోతి) బిక్కనూరు మండల కేంద్రానికి చెందిన కౌసల్య ఫౌండేషన్ యజమాని పెద్ద బచ్చు గారి జ్ఞాన ప్రకాశ్ రెడ్డి శుక్రవారం నాడు ఢిల్లీలోని హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ,దక్షిణ కాశీగా భాసిల్లుతున్న శ్రీ స్వయంభూ సిద్ధ రామేశ్వర స్వామి ఆలయ ప్రాముఖ్యతను ఆయనకు వివరించారు .అంతేకాకుండా రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైలు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని తద్వారా ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉంటుందన్నారు.నాలుగు వందల సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన స్వయంభు లింగ మహా క్షేత్రానికి ఎంతో చరిత్ర ఉందని అటువంటి ప్రాశస్త్యం ఉన్న ఆలయాన్ని సందర్శించడానికి రావాలని మంత్రి బండి సంజయ్ నీ ఆయన మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరగా ఆలయాన్ని అభివృద్ధి పరిచేందుకు అన్ని రకాలుగా సహకరిస్తానని ఆయన పేర్కొన్నట్టు ఢిల్లీ నుండి ఫోన్ కాల్ ద్వారా జ్ఞాన ప్రకాశ్ రెడ్డి “ప్రజా జ్యోతి” కి తెలియజేశారు.

# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం

**కామారెడ్డి ఆర్డీవో వీణ**

సదాశివనగర్ ఆగస్టు1 (ప్రజాజ్యోతి) కాలేశ్వరం కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని కామారెడ్డి ఆర్డీవో వీణ తెలిపారు. శుక్రవారం సదాశివనగర్ తాసిల్దార్ కార్యాలయంలో ఆమె రైతులతో మాట్లాడారు.ఉత్తునూర్, వజ్జపల్లి గ్రామాల పరిధిలోని రైతులు భూములు కోల్పోయారు అన్నారు. రైతులు ఇలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నాగిరెడ్డిపేట్,ఆగష్టు01(ప్రజాజ్యోతి): ఏల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో నాయకులు,కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణి చేసారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తూ,నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నఏకైక నాయకుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచంద్రరెడ్డి,ఆకిడి గంగారెడ్డి,దివిటీ కిష్టయ్య,ఇమామ్,శ్రీరామ్ గౌడ్,సురేందర్ గౌడ్,నర్సింహా రెడ్డి,మురళి గౌడ్ ,నారాయణ రెడ్డి ,ఫారూఖ్ సాబ్,షాహీద్ పాషా,సాయాగౌడ్,సంజీవులు,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సదాశివనగర్ ఆగస్టు1 (ప్రజాజ్యోతి) మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వాలంటీర్ మటం విజయ్ కుమార్ అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు. శుక్రవారం మర్కల్ హైవే పక్కన సదాశినగర్ పోలీస్ స్టేషన్ హైవే పెట్రోలింగ్ వారి సమక్షంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యం, కానిస్టేబుల్ ఫారుక్ ఖాజా, ప్రభు పాల్గొన్నారు .



# పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి

**సూపర్‌వైజర్ పద్మావతి**

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఆగస్ట్ 01 పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి పాలు తగించలని సూపర్ వేజర్ పద్మావతి అన్నారు.చిన్న కొడపగల్ సెక్టార్ లోని గొద్మేగాం అంగన్వాడి కేంద్రములో తల్లి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరము సూపర్ వెజార్ పద్మావతి మాట్లాడుతూ...ఈ నెల 1 తారీఖు నుండి 7 వ తారీఖు వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తామాని తెలిపారు.బిడ్డ పుట్టగానే అరగంట లోపు ఇచ్చే పాలను మూర్రు పాలు అంటారు.ఈ పాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచి , బిడ్డకు అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయాని తెలిపారు.బిడ్డ మనుగడకు,అదివృదికి దోహద పడుతాయి అన్నారు. మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లి పాలు మాత్రమే అందించలని సూచించారు.తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల ముర్రు పాలు ద్వారా విలువైన పోషకాలు అందుతాయని పిల్లలకే కాకుండా, తల్లికి కూడా అన్ని రకాలుగా మంచిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అపర్ణ,సంగమ్మ,ఆశా వర్కర్లు సునీత, రుక్మిణి గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే జన్మదినం



ఎల్లారెడ్డి ఆగస్టు -1 (ప్రజా జ్యోతి ) ఎమ్మెల్యే మదన్మోహన్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు వినోద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేదిక వద్దకు ర్యాలీగా తీసుకువచ్చి శాలువాలు పూల బొకేలతో ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. అనంతరం పద్మ శ్రీకాంత్ ప్రత్యేకంగా రాజస్థాన్ నుండి తెప్పించిన పగిడిని ధరింపజేశారు. ఆ తర్వాత మహారాష్ట్ర నుండి ప్రత్యేకంగా తెప్పించిన తల్వార్ తో కేకులు కట్ చేయించారు, ఫైర్ షార్ట్స్ తో టపాకాయలు పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్దకు వచ్చి కేక్ కట్ చేసిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యే భవిష్యత్తులో మంత్రి పదవి రావాలని కోరారు. ఉదయం నుండి ఎల్లారెడ్డి పట్టణంలో జరిగిన కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ గారు, మాజీ కౌన్సిలర్ నీలకంఠం, అల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్ సుభాష్ అప్ప నరేష్, సంతోష్, ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ పాల్గొన్నారు.

# బిచ్కుందకు చేరుకున్న అమర్నాథ్ యాత్రికులు



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఆగస్ట్ 01 అమర్నాథ్ యాత్ర వెళ్లిన బిచ్కుంద యాత్రికులు నారం సాయి, నగేష్ గురువారం ఇక్కడకు సురక్షితంగా చేరుకున్నారు.యాత్రికులకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పట్టణ ప్రవేశ మార్గంలో ఎదురేగి స్వాగతం పలికారు.అవరోధాలను అధిగమించి అమర్నాథ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకొని వచ్చిన యాత్రికులకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా బంధుమిత్రులు పూల వర్షం కురిపించారు. అనంతరం స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, యాత్రికులకు స్వాగత సత్కార కార్యక్రమాలు నిర్వహించారు. జమ్ము-శ్రీనగర్ హైవే మార్గంలో భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగి పడటంతో వీరు చేపట్టిన అమర్నాథ్ యాత్ర ప్రమాదకరంగా మారింది.రహదారులు మూసి వేయడంతో వీరంతా మార్గమధ్యలో చిక్కుకుపోయారు.అయితే సీఆర్పీఎఫ్ జవాన్లు వీరిని సురక్షితంగా రక్షించి అక్కడి సమీప ప్రాంతంలోని క్యాంపునకు తీసుకెళ్లి వసతి కల్పించారు.అక్కడ బస చేసిన యాత్రికులు పరిస్థితులు మెరుగవ్వగానే అమర్నాథ్ చేరుకొని దర్శనం చేసుకున్నారు. కొన్ని రోజుల పాటు కొనసాగిన యాత్ర గురు గురువారం బిచ్కుందకు చేరుకోవడంతో ముగిసింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం

## తేదేపా జహీరాబాద్ నియోజక వర్గ అధ్యక్షుడు పైడి గోపాల్ రెడ్డి



నాగిరెడ్డిపేట్,ఆగష్టు01(ప్రజాజ్యోతి): త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని జహీరాబాద్ నియోజక వర్గ అధ్యక్షుడు పైడి గోపాల్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు కూడా పార్టీ కార్యకర్తలు,అభిమానులు తెలంగాణాలో అలాగే ఉన్నారని,స్థానిక సంస్థల ఎన్నికల్లో తేదేపా గట్టి పోటీ ఇస్తుందని,ప్రజలకు సంక్షేమ పథకాలు,సురక్షిత పాలనా,అభివృద్ధి తెలుగుదేశంపార్టీ హయాంలోనే జరిగిందని తెలిపారు.త్వరలో తెలుగుదేశంపార్టీ పార్టీ జిల్లా,మండల కమిటీలను ఎన్నుకొని స్థానిక సంస్థల సన్నద్ధం అవుతామని,స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తెదేపాకు ప్రజలు పట్టం కడుతారని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు రాజదాస్,జయరాజ్,వెంకట్ రెడ్డి,రాజు,వెంకటేశం మోహన్ గౌడ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగ్ బిల్లులు వేతనాలు ఇవ్వాలి

## సిఐటియు డిమాండ్



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి ఆగస్ట్ 01 మద్నూర్ మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు ధర్నా నిర్వహించి కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు. జిల్లా నాయకులు సురేష్ గొండ పాల్గొని మాట్లాడుతూ ...మండలంలోని వివిధ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని,ముఖ్యంగా 9 నెలల నుండి కోడిగుడ్ల బిల్లులు,ఐదు నెలల పెండింగ్ వేతనాలు. కూరగాయల బిల్లులు. ఇతర కిరాణా సామాన్ బిల్లులు లేక కార్మికులు కిరాణా షాప్ యజమాన్యం దగ్గర ఉద్దెర సామాన్ల కొరకు తమ దగ్గర ఉన్న బంగారము పుస్తెలతాడులు కొన్నిచోట్ల తాకట్టు పెట్టి వడ్డీ కింద కిరాణా సామాన్లు తెచ్చి,తమ గ్రామాల్లో ఉన్న పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు మంచి భోజనాలు అందిస్తూ సేవలు చేస్తున్న వీరికి నెలల తరబడి. బిల్లులు ఇవాక వేతనాలు రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ఈ రెండు మూడు రోజుల్లో బిల్లులు రాకుంటే,హైదరాబాద్ లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆగస్టు ఆరు తేదీనాడు ధర్నా నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సరస్వతి,మద్నూర్ మండల అధ్యక్షురాలు సావిత్రి,డోంగ్లి మండల అధ్యక్షురాలు వచల బాయ్ ,మండల కార్యదర్శి ఫర్జానా, ఉపాధ్యక్షురాలు. లాలాబాయి,సహాయ కార్యదర్శి. మొగులవ్వ,కార్మికులు రేఖ భాయ్ ,సారు భాయ్ ,ద్రౌపత భాయ్, మద్నూర్ మండలంలోని. మరియు. డోంగ్లి. మండలంలోని వివిధ పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోతంగల్ కలాన్ లో వ్యవసాయ అధికారి పర్యటన



గాంధారి, ఆగష్టు 1 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాజా లింగం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సోయాబీన్, వరి పొలాలను పరిశీలించి, రైతులకు పంటల పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం, స్థానిక ఎరువుల దుకాణాలలో యూరియా నిల్వలను స్టాక్ బోర్డు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా రైతులకు సరైన పద్ధతులపై అవగాహన కల్పించడం మరియు ఎరువుల లభ్యతను పర్యవేక్షించడం జరిగిందని ఆయన తెలిపారు.

# సుదర్శన నరసింహ హెూమం



మాచారెడ్డి ఆగస్టు 01,(ప్రజా జ్యోతి) మాచరెడ్డి మండల కేంద్రం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు స్వాతి నక్షత్రం సందర్భంగా లోక కళ్యాణార్థం శుక్రవారం సుదర్శన నరసింహ హెూమ కార్యక్రమం 11 జంటలతో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి కామారెడ్డి రాజన్న సిరిసిల్ల నిజామాబాద్ మొదలగు జిల్లాలలో నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి ఈవో శ్రీధర్ రావు కమిటీ డైరెక్టర్లు ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# బిచ్కుంద ఏపిఎంగా రవీందర్



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఆగస్ట్ 01 బిచ్కుంద మండల ఐకెపి ఏపీఎంగా పనిచేసిన నాగరాజు బాన్సువాడకు బదిలీ అయిన నేపద్యంలో ఆయన స్థానంలో మద్నూర్ ఏపీఎంగా రవీందర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను డ్వాక్రా మహిళలకు వివరిస్తానని తెలిపారు. సంఘాలలో పెండింగ్ లో ఉన్న అప్పుల రికవరీ పై దృష్టి సరిస్తామన్నారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ




నాగిరెడ్డిపేట్,ఆగష్టు01(ప్రజాజ్యోతి):నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు విదేశాలలో నివసిస్తున్న డాక్టర్ రంగధామ్ మరియు డాక్టర్ సంధ్యా రాణి దంపతుల కుమార్తె రోషిణి 25 జతల క్రీడా దుస్తులను వితరణ చేసారు.ఈ సందర్బంగా ఈ దుస్తులను శుక్రవారం రోషిణి తాతామామలు డాక్టర్ నల్మాస్ ఆనందం మరియు భాగ్య లక్ష్మి,డాక్టర్ నల్మాస్ ఆనందమ్ లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ కు అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి విజయం సాధించాలని,నిబద్ధత మరియు అంకితభావం ఉంటే ఏదైనా సాధించవచ్చని,గ్రామీణ విద్యార్థులకు గొప్ప సామర్థ్యం ఉందని,దానిని ఉపయోగించుకుంటే అద్భుతాలు చేయవచ్చన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులకు అవసరమైన వస్తువులను సేకరించడానికి రూ. 10,000 విరాళంగా ప్రకటించారు.ఈ సందర్బంగా పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ చేసిన రోషిణికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,డాక్టర్ రంగధామ్ మరియు డాక్టర్ సంధ్యా రాణి,డాక్టర్ నల్మాస్ ఆనందమ్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీఎంగా ప్రసన్న కుమార్



గాంధారి ఆగష్టు1(ప్రజాజ్యోతి ) గాంధారి ఏపిఎంగా ప్రసన్నకుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ పని చేసిన ఏపీఎం గంగరాజు నిజామాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రామారెడ్డి మండలం ఏపిఎంగా పనిచేసిన ప్రసన్న కుమార్ ను నియమించారు. ఈ మేరకు కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## భైరవ స్వామి హుండీ లెక్కింపు



రామారెడ్డి ఆగస్టు1 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయం ఉంది లెక్కింపు శు క్రవారం నిర్వహించారు. దేవాదాయ సహాయ కమిషనర్ బి విజయ రామారావు ఆధ్వర్యంలో 218081/-రూపాయలు లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళా సంఘ సేవ సమితి సభ్యులు, ఈవో ప్రభు రాంచంద్రం గుప్తా, అర్చకులు శ్రీనివాస్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సహాయకులు నాగరాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## భూపతిరెడ్డిని సన్మానించిన మాజీ ఎంపీపీ ఈ ఇమ్మడి గోపి

ఇందల్వాయిమండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయిమండల కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగింది ప్రస్తుతం తెలంగాణ యూనివర్సిటీ కళాశాలలో సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని కళాశాలకు అనుమతులు ఇచ్చారు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసినందుకు గాను నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని మర్యాదపూర్ కలిసి ఆయనకు శాలువతో సన్మానించారు అనంతరం ఆయన



మాట్లాడుతూ మీ సేవలు మరువలేనివని మీరు చేస్తున్న సేవను గుర్తిస్తారు ప్రజలు అని ఆయనను కొనియాడారు రూరల్ భూపతి రెడ్డి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి రైతుల తరఫున ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అలాగే అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల నిజాంబాద్ నియోజకవర్గం లో ఏర్పాటు చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేయాలని ఆయన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇమ్మాడు గోపిమండల యూత్ అధ్యక్షులు దామ సుమన్ పాల్గొన్నారు

## అక్రమంగా సరుకులు తరలించిన సరే...

**సక్రమంగా సరుకులు మాత్రం అందుతున్నాయా లేదా...? విచారణ అధికారులు.**
**అసలు విషయాన్ని తప్పుదోవ పట్టించేలా అధికారుల విచారణ.**
**తూతూ మంత్రంగా అధికారుల విచారణ నివేదిక.**
**మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించిన విచారణ అధికారులు.**



ఎడపల్లి ఆగస్ట్ 01(ప్రజాజ్యోతి). ఏడపల్లి మండల కేంద్రంలోని నయా బాధి అంగడి బజార్ లో ఉన్న మూడవ నంబరు అంగన్వాడి కేంద్రంలో గురువారం అక్రమంగా అంగన్వాడి సరుకులను తరలిస్తుండగా కాలనీ యువకులు పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ సంఘటనపై బోధన్ సి డి పి ఓ పద్మజ ముగ్గురు సూపర్వైజర్లను శుక్రవారం విచారణకు పంపారు. విచారణ విషయాలను వెల్లడించేందుకు వారు అంగీకరించలేదు. బియ్యం, పాలు, బాలామృతం కేంద్రం నుండి అక్రమంగా తరలిస్తుండడం అనే విషయాన్ని విచారించాల్సింది పోయి తల్లులను పిలిచి తమకు సక్రమంగా సరుకులు అందిస్తున్నట్లు సంతకాలు తీసుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు విషయాన్ని తప్పుదోవ పట్టించి తు తు మంత్రంగా విచారణ నివేదిక తయారు చేస్తున్నట్టు స్పష్టం అవుతుంది. అంగన్వాడి కేంద్రంలో సరుకుల మిగులు, రోజువారి లెక్కలు సరిచూడాల్సింది ఉండగా అవేమి కాకుండా తల్లులను పిలిచి సంతకాలు తీసుకోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విచారణలో అక్రమంగా బియ్యం సరుకులను తరలిస్తున్న యువకులను విచారించాల్సింది పోయి తల్లులలో విచారించడం ఏమిటని పలువురు అంటున్నారు. విషయాన్ని నీరుగార్చి చివరికి మామ అనిపించేలా విచారణ జరుగుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మీడియాతో మాట్లాడేందుకు విచారణకు వచ్చిన సూపర్వైజర్లు నిరాకరించారు. విచారణ నివేదిక సిడిపిఓ పద్మజ కు అందిస్తున్నట్లు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి.**



ఎడపల్లి ఆగస్ట్ 01(ప్రజాజ్యోతి) మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిబ్బంది రవి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వహణ బిల్లులు యూక్టేర్ నుండి మినయించాలని, ఐదు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, 9 నెల కోడిగుడ్ల బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత గ్యాస్ సరఫార చేయాలని, డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఐదు నెలల బకాయి వేతనాలు చెల్లించడం లేదన్నారు. 10 నెలల కోడిగుడ్లు వంట బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గుడ్లకు ఇచ్చే బడ్జెట్ కి రెండు గుడ్లు కూడా రావని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త మేను తీసుకువచ్చి రెండు రకాలు వంటలు బాలబాలికలకు పెట్టాలని, సాంబారు రాగి జావా ఇతర పౌష్టికాహారాన్ని అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కేటాయించిన బడ్జెట్ పాత మేనుకే సరిపోవడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు 10,000 రూపాయల వేతనాన్ని చెల్లించాలని, బదిలీల నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, కార్మికులుగానే కొనసాగించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 8వ తేదీన చలో కమిషనర్ హైదరాబాద్ కార్యక్రమాన్ని సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వంతో సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం తప్పదని ఆమె గుర్తు చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ ఎడపల్లి మండల అధ్యక్షురాలు దేరాడి లక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు జంగం గంగాధర్, తదితరులు ఉన్నారు.

## ఎన్నికలలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఎడపల్లి ఆగస్ట్ 01 (ప్రజాజ్యోతి) ముఖ్యమంత్రి ఎనమూల రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ లన్ని తక్షణమే పెంచాలని, నూతన పింఛన్ లను మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ డిమాండ్ చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల ( ఆగస్టు13)న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించబోయే చలో హైదరాబాద్ మహాగర్జన సభను దివ్యాంగులు , చేయూత పింఛన్దారులందరూ విజయవంతం చేయాలని ఆమెకోరారు. 5వ తేదిన ఆర్మూర్ పట్టణానికి మందకృష్ణ మాదిగ వస్తున్నారని ఆమె తెలిపారు. మహా గర్జన సన్నాక సదస్సులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, వేల రూపాయలు, వృద్దులు, వితంతువులు ఒంటరి మహిళలు నేత,, గీత,,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ. 4000 రూపాయలుపెంచాలన్నారు. కండరాల క్షీణతవారికి 15000 రూపాయలు ఇవ్వాలని తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచడం సరికాకపోతే రాజకీయ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోటానికి ,పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు13 న హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను నిర్వహిస్తున్నందున ఈ సభకు,ప్రతి గ్రామం నుండి దివ్యాంగులు పెన్షన్ దారులు తప్పకుండా తరలిరావాలని, అలాగే చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని సుజాత సూర్యవంశీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో,ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, ఎడపల్లి మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల మారుతి మాదిగ, ఎంఎంఎస్ జిల్లా సీనియర్ నాయకురాలు పిల్లన గొయిల సావిత్రి మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి పెరవలి నాగభూషణం మాదిగ, తాడెం అబ్బయ్య మాదిగ, ఎంఎస్పి నియోజకవర్గ నాయకులు జాధవ్ ఫకీర నాయక్ , ఎంఎస్పి నాయకులు రమణ, ఎమ్మార్పీస్ సీనియర్ నాయకులు కొంద్ర పాండు మాదిగ, ఉపాధ్యక్షులు పోతనపల్లి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ప్రకృతి వ్యవసాయం పై మహిళలకు అవగాహన

ఎడపల్లి జూలై 01 (ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయం అనే కార్యక్రమంలో భాగంగా 10 మండలాల నుంచి ఇద్దరు చొప్పున సి ఆర్ పి కృషి సఖి ఈ నెల 3 వ తేదీ వరకు ఆత్మ నిజామాబాదు గారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ ఉత్తమ రైతు పాపారావుకు సంబంధించిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మహిళలకు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా జీవామృతం ఏ విధంగా చేయాలో ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ శిబిరం ఏ డి ఏ దైవ గ్లోరీ, ఆత్మ బీటీఎం భరత్ కుమార్, ఉత్తమ రైతు పాపారావు ఆయా మండలాల నుంచి వచ్చిన కృషిసఖి మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పై ఎమ్మెల్యే దృష్టి సారించాలి

**భాజపా పట్టణ అధ్యక్షుడు గోపి కిషన్**

ఎడపల్లి ఆగస్ట్ 01 (ప్రజాజ్యోతి) బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు డెబ్బై లక్షల రూపాయల ఎంపీ లార్డ్స్ నిధులు కేటాయించినందుకు ఎంపీ ధర్మపురి అరవింద్ కు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బోధన్ భాజపా పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపికిషన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మేడపాటి ప్రకాష్ రెడ్డి కార్యాలయంలో భాజపా పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గోపి కిషన్ మాట్లాడుతూ బోధన్ అభివృద్ధికి బాటలు వేస్తూ పటాన్ చెరువు నుండి బోధన్ గుండా అదిలాబాద్ వరకు కొత్త రైల్వే లైన్ ను మంజూరు చేసినందుకు, నవీపేట ,ఎడపల్లి ,బోధన్ పట్టణంలో ఆర్ఓబి ఫ్లైఓవర్లు మంజూరు చేసినందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు అందుకు కృషి చేసిన మెడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డి లకు బోధన్ నియోజకవర్గ బిజెపి పార్టీ తరపున మరియు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ కు బోధన్ నియోజకవర్గం పై ప్రత్యేకమైన అభిమానం ఉందని, ఇంకా అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఆయనకు బోధన్ నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. అట్లాగే ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు వచ్చే రెండవ బిల్లు కొరకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన అప్ లో ఎంటర్ చేస్తేనే రెండో బిల్లు వస్తుందని, ప్రజలు దీనిని గమనించి ఇందిరమ్మ ఇండ్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని గమనించలని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కానీ , అధికారులు గానీ ఈ బిల్లుల విషయంలో ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అట్లాగే బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి గారు బోధన్ అభివృద్ధి పైన దృష్టి సారించి అభివృద్ధి లేక కుంటుపడుతున్న గ్రామాలలో డ్రైన్లు, సిసి రోడ్ నిర్మాణాల కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ రూరల్ అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, రెంజల్ మండల అధ్యక్షులు క్యాతం యోగేష్, సాలూర మండల అధ్యక్షులు రావుబ గంగాధర్ , మాజీ కౌన్సిలర్ మాసిని వినోద్ (చిన్న),నాయకులు వాసు, స్వప్నిల్ , బండారీ రవి, కృష్ణ, ఫణి పాల్గొన్నారు.